జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం 12-7-2024
పేజీలు :8



## అసెంబ్లీ సమావేశాల తరువాతే 'రైతుభరోసా'

**మామిళ్లగూడెం, జూలై 11 :** రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తరువాతే పూర్తిస్థాయి మార్గదర్శకాలు రూపొందించి 'రైతుభరోసా' పథకాన్ని అమలు చేస్తామని రైతుభరోసా పథకం రాష్ట్ర క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు పంటల సాయం నిలుపుదల చేయాలని, రియల్ ఎస్టేట్ భూములు, సాగుకు పనికిరాని భూములకు కూడా పంటల పెట్టుబడి సాయాన్ని బంద్ పెట్టాలని రైతులు, ప్రజల నుంచి అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. అయితే ఈ పథకం అమలులో రైతులు, ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించేందుకే ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా విస్తృతస్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి సలహాలు, సూచనలు స్వీకరిస్తున్నట్లు చెప్పారు.



# పడకేసిన ప్రత్యేక పాలన

2 లో

- పంచాయతీలను పట్టించుకోని ప్రత్యేక అధికారులు
- మంచినీరు,వీధిలైట్లు సమస్యతో గ్రామ ప్రజలు ఇబ్బందులు

పల్లెల్లో ప్రత్యేకాధికారుల పాలన పడకేసింది.ఒక్కో అధికారికి మూడు, నాలుగు పంచాయతీల బాధ్యతలను అప్పగించడం, వారు చుట్టపు చూపుగా గ్రామాలకు రావడంతో పంచాయతీల పాలన అస్తవ్యస్థంగా మారిపోయింది. గ్రామాలపై పై పర్యవేక్షణ కొరవడడంతో ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారు. మండలంలో 22 గ్రామ పంచాయతీలు ఉండగా ప్రత్యేక అధికారులు నామమాత్రంగానే పల్లెల ముఖం చూడడం లేదు. దీంతో పంచాయతీల్లో పర్యవేక్షణ కొరవడింది. దీని ఫలితంగా స్థానికంగా పంచాయతీ కార్యదర్శులపైనే మొత్తం భారం పడుతున్నది. ప్రత్యేకాధికారుల పాలనకు ముందు పంచాయతీ ఖాతాల్లోని నిధులను సర్పంచులు వాడేసుకున్నారు. దింతో ఇప్పుడు పంచాయతీల ఖాతాల్లో ఒక్క పైసా కూడా లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు తలలు పట్టుకుంటున్నారు.పంచాయతీల పాలన మొక్కుబడిగా సాగుతోంది. గ్రామాల్లో పారిశుధ్య పనులు పూర్తి స్థాయిలో జరగడం లేదు.మండల పరిధిలోని మోటమర్రి గ్రామపంచాయతీలో నెల రోజులుగా అభివృద్ధి పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడ లాగే ఉన్నాయి.

## పేకాట రాయుళ్ల అరెస్ట్



**మండలం లోని మర్లకుంట వ్యవసాయ భూమి సమీపంలో పేకాట**

**పెనుబల్లి, జులై 11 (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండలం లోని మర్లకుంట వ్యవసాయ భూమి సమీపంలో పంట కాలవ పక్కన పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను వియం బంజర పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం రావడంతో స్థానిక ఎస్సై కె. వెంకటేష్ తన సిబ్బందితో కలిసి గురువారం సాయంత్రం దాడులు నిర్వహించారు. దాడిలో పేకాట ఆడుతున్న 4 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.23 వేల నగదు, 4 బైకులు స్వాధీనం చేసుకున్నారు. మిగతా కొంతమంది తప్పించుకొని పోయారని, వారిని కూడా పట్టుకుంటామని అన్నారు. ఈ మేరకు నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.



## గణాంకాల హ్యాండ్ బుక్ ఆవిష్కరణ

**ఖమ్మం ప్రతినిధి, జూలై 11 ప్రజా జ్యోతి:** 2022-23 సంవత్సర జిల్లా గణాంకాల హ్యాండ్ బుక్ ని గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ శ్రీనివాస్, డిఆర్డీవో సన్యాసయ్య, జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, సింగరేణి మండల మహిళా సమైఖ్య అధ్యక్షురాలు సుహాసిని తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ కలిసిన బాణాపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ముదిగొండ జూలై 11(ప్రజా జ్యోతి) :** హైదరాబాద్ లోని నాంపల్లి తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్యాలయంలో రాయల నాగేశ్వరరావు రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ గా పదవి బాధ్యత స్వీకరిస్తున్న సందర్భంగా ముదిగొండ మండల బాణాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కలిసి వారికి పుష్ప గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు ముదిగొండ మండల మొదటి జోన్ ఇంచార్జి, భూక్యా ధర్మ నాయక్,ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ ఉపధ్యక్షుడు వట్టికూటి వేంకటేశ్వర్లు,బాణాపురం, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మారికంటి వేంకటేశ్వర్లు,బాణాపురం గ్రామ సొసైటీ డైరెక్టర్ వున్నాం పూర్ణచందర్ రావు ,గ్రామ సర్పంచ్ అవుల లక్ష్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి, ప్రధాని ఎవరైనా గురువులకే ప్రత్యేక స్థానం..

**మాజీ సర్పంచ్ బద్దం నిర్మల ఆధ్వర్యంలో ఘన సన్మానం.**



**తల్లాడ, జులై 11 ( ప్రజా జ్యోతి న్యూస్):** లిదేశ ప్రథమ పౌరుడు రాష్ట్రపతి అయినా, ప్రధానమంత్రి అయినా ఎవరైనా వారి గురువులు కనిపిస్తే నమస్కరించాల్సిందేనని, అంతటి మహోత్తరమైన స్థానం ఉపాధ్యాయులకే దక్కుతోందని తల్లాడ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు అన్నారు. గురువారం తల్లాడ మండలంలోని రెడ్డిగూడెం(కొడవటిమెట్ట) ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎంగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన స్పందన, వరప్రసాద్ లకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం గ్రామ మాజీ సర్పంచ్ బద్దం నిర్మల కోటిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీపీ మాట్లాడుతూ టీచర్ అనగానే పాఠాలు చెప్పి వెళ్లిపోయామా అనేది కాకుండా విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్ది, మంచి విద్యాబుద్ధులు నేర్పించి విద్యార్థులతో పాటు వాళ్ళ తల్లిదండ్రుల మన్ననలను పొందటం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులుగా కాకుండా సేవా కార్యక్రమాల్లో కూడా రాణించారని వారి సేవలను గుర్తు చేశారు. అనంతరం వారిని శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బద్దం కోటిరెడ్డి, పైడిపల్లి రవి, ఉపాధ్యాయులు సునీత, శివరాణి, ఎస్ఎంసి మాజీ చైర్మన్ మోదుగు రజిని, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# తల్లాడ రింగురోడ్డును పట్టించుకోని అధికారులు..

**ఎక్కడా కూడా కనిపించని నాటిన మొక్కలు..**

**వందల సంఖ్యలో వేస్తే నామమాత్రంగా కనిపిస్తున్న వైనం..**



**తల్లాడ, జులై 11 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ రింగురోడ్డు రోజురోజుకు శిథిలావస్థకు చేరుతుంది. రింగ్ రోడ్డు చుట్టూ ఉన్న ఇనుప గ్రిల్స్ విరిగిపోతున్నాయి. వివిధ వాహనాలు ఢీకొని గ్రిల్స్ విరిగిపోయి ఉన్నప్పటికీ వాటికి మరమ్మత్తులు చేయాల్సిన అధికారులు తూతూమంత్రంగా వదిలేస్తున్నారు. వాటిని ఏనాడు కూడా పట్టించుకున్న పాపాన పోవడం లేదు. డివైడర్ లేకపోవడంతో అనేక ప్రమాదాలు ఇటీవల కాలంలో జరిగాయి. దీంతో మండల అధికారులు తూతూమంత్రంగా డివైడర్ మధ్యలో పూలకుండీలను పెట్టి చేతులు దులుపుకున్నారు. కనీసం ప్రమాద హెచ్చరిక, సూచిక బోర్డులు పెట్టకుండా పూలకుండీలు పెట్టి మసి పూసి మారేడు కాయచేసిన సందంగా చేస్తున్నారు. రింగు చుట్టు పిచ్చి మొక్కలతో దర్శనమిస్తున్నాయి. హరితహారంలో భాగంగా నాటిన మొక్కలు కనిపించకుండా పిచ్చి మొక్కలు మాత్రం ఏపుగా పెరిగి పెరగటంతో దోమలు, ఈగలు స్వైర విహారం చేస్తున్నాయి. వర్షాలు వచ్చినప్పుడు రింగ్ రోడ్డు చుట్టూ భారీగా వరద నీరు చేరుతుండటంతో పాటు ఆ ప్రాంతంలో నీరు నిల్వ ఉండటంతో డ్రైనేజీ గుంత కనిపించక అనేక ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. మండల కేంద్రానికి పట్టుకొమ్మగా ఉన్న రింగురోడ్డుని సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం లక్షలాది రూపాయలు మంజూరు




చేస్తున్నప్పటికీ ఆ నిధులను ఏం చేస్తున్నారు తెలియక ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. సంబంధించిన అధికారులు ఏనాడు కూడా వాటిని పట్టించుకున్న దాఖలాలు లేవని ప్రజలు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా తల్లాడ మేజర్ పంచాయతీలో నర్సరీ నుండి వేల సంఖ్యలో పంచాయతీ మొత్తం మొక్కలు నాటితే అవి ఇప్పటివరకు నామమాత్రంగానే కనిపిస్తున్నాయి. సరైన నీరు వాటికి ఏర్పాట్లు చేయకపోవడంతో చెట్లు విరిగి కనిపించడం లేదు. కేవలం అక్కడక్కడ మాత్రమే చెట్లు మొక్కలు కనిపిస్తున్నాయి. ఇటీవల కాలంలో పల్లె ప్రకృతి వనం కూడా ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి అయింది. లక్షలు హెచ్చించి పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేసినప్పటికీ దాన్ని మాత్రం ప్రజలకు అందుబాటులో తేవటంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇటీవల కాలంలో రెండు రోజుల క్రితం సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి చేతుల మీదుగా ఓ వెంచర్ లో మొక్కలు నాటించారు. హరితహారంలో నాటిన మొక్కల్లాగానే వీటిని కూడా పట్టించుకుంటారో లేరోనని ఆందోళనలో ప్రజలు ఉన్నారు. హరితహారం, వనమహోత్సవం కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వాలు లక్షలాది రూపాయల వెచ్చించి మొక్కలు నాటాలని ఊరూరా ప్రచారంతోపాటు నిధులను సమకూరుస్తుంటే మండల అధికారులు తీరువల్ల ఆ పథకాలు అభాష్ పాలు అవుతున్నాయి. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న తల్లాడ మండల అధికారులపై విచారణ చేసి జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# వైద్య కళాశాల భవనాల నిర్మాణం నాణ్యతతో చేపట్టాలి: కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, జూలై 11 ప్రజా జ్యోతి:** ఖమ్మం అర్బన్ మండలం బల్లేపల్లి, రఘునాథపాలెం మండలం రఘునాథపాలెం గ్రామాల్లో సుమారు 40 ఎకరాల్లో నిర్మించనున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవనాల నిర్మాణ ప్రతిపాదిత స్థలాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా, ఆదర్శ కళాశాలగా భవనాల నిర్మాణం ఉండాలని ఆయన అన్నారు. భవనాల నిర్మాణం నాణ్యతతో చేపట్టాలన్నారు. ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని, స్థల సమస్యలు ఉంటే త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. ఈ సందర్భంగా స్థలం అంత కలియ తిరుగుతూ, కళాశాలకు సంబంధించి భవనాల నిర్మాణం పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వర రావు, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఖమ్మం ఆర్డీవో గణేష్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, తహశీల్దార్లు సిహెచ్. స్వామి, విల్సన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో పడకేసిన ప్రత్యేక పాలన

**బోనకల్,జులై 11,ప్రజాజ్యోతి:** గ్రామంలో త్రాగునీటి సమస్య తీవ్రంగా తలెత్తడంతో గ్రామ ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్న ప్రత్యేక అధికారి పట్టించుకున్న దాఖలాలు లేవని గ్రామ ప్రజలు వాపోతున్నారు.అలాగే వీధిలైట్లు కొన్ని వెలగ పోవడంతో రాత్రులు రోడ్లపైకి రావాలంటే భయం వేస్తుందని రాత్రి వేళల్లో పాములు కూడా రోడ్లపై సంచరించడం జరుగుతుందని గ్రామ ప్రజలు వాపోతున్నారు.ప్రస్తుత వర్షాకాలంలో గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపడకపోతే ప్రజలు జబ్బుల బారినపడే అవకాశం ఉంది.ఇప్పటికే గ్రామాల్లో చిన్న పెద్దా అనే తేడా లేకుండా అనారోగ్యానికి గురవుతున్నారు.పారిశుధ్య చర్యలు తీసుకోకపోతే పరిస్థితి చేయిదాటి పోయే ప్రమాదం ఉందని గ్రామీణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

**గ్రామ పంచాయతీల్లో నిధులకు కటకట..**

గ్రామ పంచాయతీలు నిధుల కటకటను తీవ్రంగా ఎదుర్కొంటున్నాయి. ఖాతాల్లో డబ్బులు లేక, అత్యవసర పనులకు ఖర్చు చేయలేక సతమతమవుతున్నారు. పారిశుధ్య కార్మికులకు జీతాలు, పైపుల లీకేజీ మరమ్మతు, బోర్ల మరమ్మతు పనులు, పంచాయతీ ట్రాక్టర్ నెలవారీ బ్యాంకు వాయిదా, గ్రామాల్లో విద్యుత్ దీపాలు, నెలనెలా విద్యుత్ బకాయిలు.. ఇవన్నీ కచ్చితంగా చెల్లించాల్సిందే. నిధులు లేకపోవడంతో ఈ బరువు బాధ్యతల గురించి ప్రత్యేకాధికారులు అంటీముట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే ఒక్కో గ్రామపంచాయతీ రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు అప్పు చేసి చెల్లిస్తున్నారు.పంచాయతీల ప్రత్యేకాధికారులు ఖర్చు విషయంలో ముఖం చాటేయడంతో భారమంతా పంచాయతీ కార్యదర్శులపైనే పడుతోంది. నాలుగు రోజులు ఉండిపోయే వాళ్లమని ప్రత్యేకాధిరులు దాటవేత ధోరణిని అనుసరిస్తున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది.




## జిల్లా స్థాయి పోటీలో జక్కేపల్లి విద్యార్థి ప్రతిభ



**కూసుమంచి జులై 11 ప్రజా జ్యోతి:** జిల్లా స్థాయిలో జరిగిన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఖమ్మంలో జరిగిన ఆర్ట్ పోటీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జక్కేపల్లి పదవ తరగతి విద్యార్థిని తులసి ప్రియా జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి గెలిపొంది. జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర్ శర్మ చేతుల మీదుగా మెమోంటో, ప్రసంశ పత్రాన్ని అందుకున్నారు. ఆమెకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోటు శ్రీనివాసరావు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఇందిరమ్మ, ఉపాధ్యాయులు రవి కుమార్, శ్రీనివాసరెడ్డి ఉపేంద్ర,కృష్ణలత, లక్ష్మీనారాయణ ,జానీ మియా, రామకోటి, ధనలక్ష్మిబాయి తోపాటు గ్రామ పెద్దలు తదితరులు అభినందించారు.

## న్యూలక్ష్మీపురంలో కూరపాటి శివ చిత్రపటానికి నివాళి



**ముదిగొండ జులై 10(ప్రజా జ్యోతి) :** మండలపరిధిలో న్యూలక్ష్మీపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,సేవాదళ్ మాజీ మండల అధ్యక్షులు ఊరుకొండ రాజు,బావ కూరపాటి శివ చిత్రపటానికి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జి దయాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మహమ్మద్ అజ్గర్ గురువారం పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈకార్యక్రమంలో కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షులు పోతురాజు పురుషోత్తం,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పల్లెపొంగ రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొట్టే శ్రీనివాసరావు,బి రాంబాబు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిని కలిసిన యూత్ నాయకుడు మురళి



**బోనకల్,జులై 11,ప్రజా జ్యోతి:** రావినూతల గ్రామానికి చెందిన గణపారపు మురళి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డినీ బుధవారం తాడేపల్లి పార్టీ ఆఫీస్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. గణపారపు మురళి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రలా ప్రజలుకు సుపరిపాలన రాజన్న జగనన్నతోనే సాధ్యం అని అన్నారు.రానున్న రోజుల్లో జగన్ నాయకత్వంలో మరల ప్రభుత్వం ఏర్పడటం ఖాయం అని అన్నారు.

# మంత్రి పొంగులేటి చొరవతో త్వరలో చెక్ డ్యాంల నిర్మాణం

**రెవెన్యూ మంత్రి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తీర్థాల, కట్టు కాచారం, సదాశివపురం వద్ద స్థలాల పరిశీలన**





**కూసుమంచి జూలై11 ప్రజా జ్యోతి :** రైతులకు వేసవిలో సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా, భూగర్భ జలాల నిల్వలు పెరిగేలా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెక్ డ్యాముల నిర్మాణాలు త్వరలోనే చేపట్టబోతున్నారని మంత్రి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల దేవస్థానం వద్ద మున్నేరు కాలువను పరిశీలించారు. ఆలయ అవసరాలు, స్థానిక రైతులకు ఉపయోగపడేలా ఇక్కడ మినీ చెక్ డ్యాం నిర్మాణం అవసరాన్ని గుర్తించినట్లు తెలిపారు. అనంతరం నేలకొండపల్లి మండలంలోని కట్టు కాచారం పైనంపల్లి ఏరు, సదాశివపురం గ్రామాల్లోని వాగులను స్థానిక నాయకులతో కలిసి దయాకర్ రెడ్డి పరిశీలించారు. ఈ నిర్మాణాలతో రైతుల సాగు విస్తీర్ణం పెరుగు తుందని స్థానిక కర్షకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి పొంగులేటి రైతులెవరికీ ఇబ్బంది రాకుండా ప్రణాళికతో ముందుకు వెళు న్నారని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఐబీ ఈఈ వెంకటేశ్వరరావు, డీఈ లు మన్మథరావు, తాళ్ళురి నరేష్, కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, నాయకులు ఏనుగు వెంకటరెడ్డి, మద్ది కిషోర్ రెడ్డి, బోడా వెంకన్న, నేలకొండపల్లి మండల నాయకులు కొడాలి గోవిందరావు, వెన్నపూసల సీతారాములు, మామిడి వెంకన్న, కొర్లకుంట నాగేశ్వరరావు, చందూ నాయక్, మాజీ ఎంపీపీ తీగ వెంకటేశ్వర్లు, ఏటుకూరి చిన్న పుల్లయ్య, బోయపాటి నారాయణ, బోయపాని రాంబాబు, వీరబాబు, చిత్తూరి అచ్చయ్య, తీగ రమణయ్య, సైదులు, భూక్యా పీరు, రుషికేషి, మేళ్లచెరువు నాగేశ్వరరావు, సుధాకర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు త్వరితగతిన పూర్తిచేయాలి: కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, జూలై 11 ప్రజా జ్యోతి:** అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యాశాఖ, ఇంజనీరింగ్ శాఖ, మండల సమాఖ్య లతో పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఇంజనీరింగ్ శాఖల వారిగా కేటాయించిన పాఠశాలలు, పనుల పూర్తిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాలలు ప్రారంభం అయి తరగతులు నడుస్తున్నట్లు, అధికారులు వ్యక్తిగత శ్రద్ధ తీసుకొని మంజూరు పనులు పూర్తిచేయాలన్నారు. పంచాయతీ రాజ్ విభాగానికి 423 పాఠశాలలు కేటాయించగా, 248 పనులు పూర్తికాగా, 175 చోట్ల పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. మునిసిపల్ ఇంజనీరింగ్ విభాగంచే 51 పాఠశాలల పనులు చేపట్టగా, 30 చోట్ల పనులు పూర్తికాగా, 21 చోట్ల వివిధ దశల్లో ఉన్నాయన్నారు. విద్యాశాఖ ఇంజనీరింగ్ విభాగం ద్వారా 177 పాఠశాలల పనులు చేపట్టగా 104 చోట్ల పూర్తయినట్లు, 73 చోట్ల పురోగతిలో ఉన్నట్లు ఆయన అన్నారు. రోడ్లు, భవనాల శాఖచే 260 పాఠశాలల పనులకు గాను 112 చోట్ల పూర్తయినట్లు, 148 చోట్ల పురోగతిలో ఉన్నాయన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగం చే 44 పాఠశాలల అభివృద్ధి పనులకు గాను 14 చోట్ల పనులు పూర్తికాగా, 30 చోట్ల పురోగతిలో ఉన్నాయన్నారు. నిధులకు ఎలాంటి సమస్యలేదని, పూర్తయిన పనులకు వెంట వెంట ఎంబి రికార్డ్ చేసి, చెల్లింపులకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎంపిడిఓ లు, ఎంఇఓ లు మండల పరిధిలోని అధికారులతో సమీక్ష చేసి, మండలాల వారిగా పనుల పూర్తికి కార్యాచరణ సమర్పించాలన్నారు. ఇంజనీరింగ్ అధికారులు ప్రతి పాఠశాల సందర్శన చేయాలని, పనుల పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు. విద్య, వైద్యం ఎంతో ప్రాముఖ్యత గల అంశాలని, విద్య పరంగా వసతుల కల్పనకు అధికారులుగా ఇది మంచి అవకాశమని తెలిపారు. మంచి పాఠశాలలు, మంచి వసతులు ఉంటే పిల్లల జీవితాలు మెరుగుపర్చుకోవడానికి మంచి అవకాశం ఉంటుందన్నారు. వచ్చే నెల రోజుల్లో అన్ని పాఠశాలల పనులు పూర్తయ్యేలా పకడ్బందీ కార్యాచరణ చేయాలన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య, జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, సిపిఓ శ్రీనివాస్, వివిధ శాఖల ఇఇ లు, డిఇ లు, ఏఇ లు, పెనుబల్లి మండల సమైక్య అధ్యక్షురాలు, జిల్లా సమైక్య కోశాధికారి రాధిక, జిల్లాలోని మండల సమైక్య బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేయాలి: అదనపు కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి, జూలై 11 ప్రజా జ్యోతి:** విద్యార్థులు ఇష్టంతో చదవాలని, ఎంచుకున్న లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేయాలని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు. గురువారం అదనపు కలెక్టర్ కూసుమంచి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యా బోధన ఉంటు ందన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల కల్పన చేశామన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా, ఇష్టంతో చదివినప్పుడే ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారని తెలిపారు. విద్యార్థుల హాజరు, యూనిఫామ్ అందరికి అందింది అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు ఖమ్మం లోని ప్రభుత్వ బిసి, ఎస్సి హాస్టళ్లను ఆకస్మిక తనిఖీలు చేశారు. వంట గది, వంట సరుకులను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నది అడిగి తెలుసుకున్నారు. పరిశు భ్రతను పాటించాలని, పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా, సానిటేషన్ బాగుండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# మహిళలను ఆర్థికంగా ఎదగాలి: కలెక్టర్

**ఏపీఎం, సిప, మహిళా సమైక్య సంఘాల బాధ్యులతో మహిళా శక్తి పథక అమలుపై సమావేశం**

**ఖమ్మం ప్రతినిధి, జూలై 11 ప్రజా జ్యోతి:** మహిళలను ఆర్థికంగా శక్తిమంతులను చేయడమే మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు, ఏపీఎం, సిప, మహిళా సమైక్య సంఘాల బాధ్యులతో మహిళా శక్తి పథక అమలుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళా శక్తి పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సూక్ష్మ పరిశ్రమలు, వ్యాపారాలను ప్రోత్సహించి సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళల ఆర్థిక స్వావలంబనకు సహకరించడం, మహిళల సామాజిక భద్రత కోణంలో సంఘాలను బలోపేతం చేయడానికి చర్యలు అన్నారు. సూక్ష్మ తరహా పరిశ్రమలను గుర్తించి, మహిళలు తమ నైపుణ్యాలకు తగ్గ ఉత్పత్తులను ఎంచుకుని, ఆ ఉత్పత్తులకు అవసరమైన నైపుణ్యాన్ని అందించడం, ఉత్పత్తికి అవసరమైన ఆర్థిక సహకారం కోసం బ్యాంక్ లింకేజీల సదుపాయం కల్పించడం, ఉత్పత్తి అయిన సరుకులు మార్కెటింగ్ కు అవసరమైన ప్రణాళికలు, సహకారం అందివ్వడం మహిళాశక్తి పథకంలో భాగమని ఆయన




అన్నారు. జిల్లా, మండల మహిళా సమాఖ్యలు వారు స్వంతంగా నిర్వహించగలిగే యూనిట్లు ఎంచుకోవాలన్నారు. ఆయా యూనిట్ల నిర్వహణపై అనుభవం ఉంటే లాభసాటి అవుతుందన్నారు. మహిళా శక్తి కుట్టు కేంద్రాలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్ కుట్టు పని అయిపోయినందున, ఖాళీగా ఉండగా, ప్రయివేటు పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్ ఆర్డర్లు పొందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్యూటీ పార్లర్, నాటుకోళ్ల పెంపకం, పాడి గేదెలు, టెంట్ హౌజ్ తదితర యూనిట్లపై చర్చ చేశారు. ప్రతి మండలంలో ఎంపిడిఓ, ఏపీఎం, మండల సమైక్య లు సమావేశాలు ఏర్పాటు చేసుకొని మండల మహిళా శక్తి ప్లానింగ్ సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య, జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, సింగరేణి మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సుహాసిని, పెనుబల్లి మండల సమైక్య కోశాధికారి రాధిక, అధికారులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన గురుపౌర్ణమి వేడుకలు

**ఖమ్మం ప్రతినిధి, జూలై 11 ప్రజా జ్యోతి:** నగరంలోని గాంధీచౌక్ లో గురుపౌర్ణమి వేడుకలు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. ఆషాడ శుద్ధ పౌర్ణమి నుంచి వేడుకలను ప్రారంభించి పదకొండు రోజుల పాటు నిర్వహించే ఉత్సవాల్లో సాయినాధునికి ప్రత్యేకంగా పంచామృతాలతో అభిషేకాలు, నగర సంకీర్తనలు, గ్రామోత్సవాలు, ఊరేగింపులు, కోలాట కార్యక్రమాలు నాధుని మందిరాలు భక్తులతో కోలాహలంగా 11 రోజులపాటు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. మంగళతోరణ ధారణ, శ్రీ సాయినాధుని సుప్రభాతం, కాకడ హారతి యాగ సంకల్పం, ఆలయప్రదక్షిణ, గోపూజ, గణపతి పూజ, పుణ్యాహవాచనం, ఋుత్విక్వరునలు దీక్షాధారణ, పంచగవ్యారాధన, అఖండ దీపారాధన, ప్రధాన కలశస్థాపన, యోగిని, వాస్తుక్షేత్రపాలక నవగ్రహ, నక్షత్ర శ్రీ సర్వతోభద్ర మంటప అరాధన, ముత్సంగ్రహణం, అగ్నిమధనము, అగ్ని ప్రతిష్ఠాపన, అంకురారోపణ, సర్వదేవత ఆహ్వానము, బలిహరణ, ధుని పూజ. ఉ౹౹గం౹౹ 8-00 లకు శ్రీ షిరిడి సాయినాధునిక పంచసూక్త "పంచామృతాభిషేకం" షిరిడి సంస్థాన్ మాజీ అర్చకులు, 35 సం?ల నుండి షిరిడి బాబా వారికి మంగళస్నానం చేయించిన పూజారి శ్రీ కేశవ్ ధర్మాధికారి గారిచే "సాయి మాలా దీక్షాధారణ ఉ?గం? 10-00 లకు "శ్రీ లక్ష్మీగణపతి హెూమం" (ఫలితం : సర్వకార్య సాఫల్య



సిద్ధ్యర్థం) మ౹౹గం౹౹ 12-30 ని?లకు పూర్ణాహుతి రా౹౹గం౹౹ 7-30 ని?లకు పల్లకి సేవ, రా౹౹గం౹౹ 8-30 ని?లకు సాయి హారతులు, నీరాజన మంత్రపుష్పము, చతుర్వేదస్వస్తి, పవళింపు సేవ వంటి కార్యక్రమలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరప్రదాత షిర్డిసాయి మందిర్ కమిటీ చైర్మన్ డాక్టర్‌వేములపల్లి వెంకట ేశ్వరరావు, సెక్రటరీ అర్వపల్లి నిరంజన్, కోశాధికారి కురువెళ్ళి వెంకట జగన్మోహన్ రావు, పొట్టి ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా రాయల నాగేశ్వరరావు బాధ్యతల స్వీకరణ

**హాజరైన మంత్రులు తుమ్మల, పొంగులేటి,ఎంపీ రాఘరాం రెడ్డి, డిసిసి అధ్యక్షులు దుర్గాప్రసాద్**

**భారీగా తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తలు**




రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్‌గా రాయల నాగేశ్వరరావు గురువారం హైదరాబాద్ గిడ్డంగుల సంస్థ కార్యాలయంలో అట్టహాసంగా అభిమానుల మధ్య బాధ్యతలు స్వీకరించారు.. మంత్రులు తుమ్మల, పొంగులేటి కుర్చీలో కూర్చోబెట్టి అభినందనలు తెలిపారు. చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన రాయల నాగేశ్వరరావు కి వేద పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి ఆశీర్వదించారు...ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివచ్చారు. దీంతో గిడ్డంగుల కార్యాలయం కోలాహలంగా మారింది. ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ. కార్పొరేషన్ పదవిని కూడా అందరికీ ఉపయోగపడేలా చేస్తానని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల, పొంగులేటి, ఇచ్చినటువంటి అవకాశాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకొని ప్రజలందరికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. తమ శాఖ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని చెప్పారు..

## జంతువుల జనన నియంత్రణ కేంద్రం సందర్శన

**ఖమ్మం ప్రతినిధి, జూలై 11 ప్రజా జ్యోతి:** మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య గురువారం జంతువుల జనన నియంత్రణ కేంద్రాన్ని అసిస్టెంట్ కమిషనర్ సంపత్ కుమార్ తో కలిసి సందర్శించారు. రోజుకి ఎన్ని కుక్కలకి సర్జరీ చేస్తున్నారు.. ఎన్ని కుక్కలు వస్తాయి.. రోజు కుక్కలని ఎలా పట్టుకుంటున్నారు.. ఎవరు పట్టుకుంటున్నారు.. అనేది అక్కడ డాక్టర్ని అడిగి తెలుసుకున్నారు. కుక్కలను డివిజన్ వారీగా పట్టుకుంటున్నారా ఎలా పట్టుకుంటున్నారు.. పట్టుకున్న తర్వాత వాటికి సర్జరీ అయిన తర్వాత వాటిని ఏం చేస్తారనేది అనే సంబంధిత సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం, ( ఎఫ్ఎస్టిపి) ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఎఫ్ ఎస్టిపిలోకి రోజు ఎన్ని ట్యాంకర్లు వస్తాయి అనేది అక్కడ సిబ్బందితో మాట్లాడి కనుక్కోన్నారు. అటెండెన్స్ రిజిస్టర్ మైంటైన్ చేస్తున్నారా లేదా,ఎంతమంది వర్కర్స్ పనిచేస్తున్నారు. ట్యాంకర్స్ వచ్చేది నోట్ చేసుకుంటున్నారా లేదా టెస్టింగ్ చేస్తున్నారా లేదా అనేది పరిశీలించారు. అనంతరం దారిలో ఉన్నటువంటి అంగన్వాడీ కేంద్రానికి వెళ్లి అక్కడ ఎంతమంది పిల్లలు ఉన్నారు పిల్లలకి ఏమేమి ఆహార పదార్థాలు పెడుతున్నారనేది తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అక్కడ సిబ్బందిని అడిగారు. పక్కనే ఉన్న అసిస్టెంట్ కమిషనర్ ను వారికి కావలసినటువంటి వసతులను సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరగా అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వీధి వ్యాపారులకు గొడుగులు పంపిణీ

**వైరా, జులై 11 ( ప్రజా జ్యోతి):** వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో గురువారం వైరా లో వీధి వ్యాపారులకు




గొడుగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చింతలపూడి వెంకటేశ్వరావు మాట్లాడుతూ వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎంతో మంది వీధి వ్యాపారులకు ఎండ నుండి రక్షించుకు నేందుకు గొడుగులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి అబ్బూరి రమేష్, కొల్లా రాంబాబు, కట్ల సురేష్, కాటేపల్లి రామకృష్ణ, తాడికొండ రాము, చెరుకూరి శ్రీనివాస్ రావు,దావులురి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# దారి దోపిడీ దొంగల అరెస్ట్ :ఎస్సై నరేష్

**ముదిగొండ జులై 10) ప్రజా జ్యోతి):** ఈనెల 8న అర్ధరాత్రి 12:30 సమీపంలో రామాంజనేయులు అనే విద్యార్థి చిరుమర్రి నుండి కమలాపురం వెళ్తుండగా వనంవారికిష్టాపురం గ్రామ సమీపాన ఉన్న ఫంక్షన్ హాల్ వద్ద ముగ్గురు వ్యక్తులు స్కూటీపై వచ్చి రామాంజనేయులు బైకు ఆపి



చా%శీ%పుతానని బెదిరించి అతని వద్ద నుంచి 2,20 వేలు యమహా బైక్ తోపాటు,రూ 30 వేల ఒప్పో స్మార్ట్ ఫోన్ ని దోపిడీ చేశారని గురువారం ఎస్సై గజ్జెల నరేష్ తెలిపారు.ఎస్సై నరేష్ చాకచక్యంతో 48 గంటల్లోనే దోపిడీ దొంగలను పట్టుకొని దోపిడీ గురైన బైకు,ఫోనును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.దోపిడి చేసిన దొంగలు ఖమ్మం రూరల్ మండలానికి చెందిన ఏ1,పోతురాజు నవీన్,(పల్లెగూడెం) ఏ2.మందాటి అజయ్ కుమార్,(ఎం వెంకటాయపాలెం),ఏ3 బొబ్బిలి లోకేష్ (ఎం వెంకటయపాలెం) ఎస్సై నరేష్ తనదైన శైలిలో వ్యవహరించి దారిదోపిడి దొంగలను పట్టుకున్న అరెస్టు చేసి రిమాండ్ కు పంపిన మండల ఎస్సై గజ్జెల నరేష్ ను మండల ప్రజలతోపాటు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు,జిల్లా ఉన్నతి అధికారులు అభినందించారు.




## విశ్వ హరిహర పీఠంలో వారాహి అమ్మవారి ఉత్సవాలు

**సత్తుపల్లి జులై12 ప్రజా జ్యోతి ఆర్‌సి:** మండల పరిదిలోని గంగారం గ్రామంలో గల విశ్వ హరిహర పీఠంలో ఈ నెల 13, శనివారం వారాహి అమ్మవారి నవరాత్రులలో భాగంగా ఉదయం 9 :00 నుండి ఉత్సవాలు ప్రారంభకానున్నాయని ప్రముఖ పంచాంగ కర్త, విశ్వహరి హరపీఠం వ్యవస్థాపకులుశ్రీ పెద్దింటి సూర్యనారాయణ మూర్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.నవరాత్రి ఉత్సవాలలో బాగంగా శ్రీ వారాహి అమ్మవారి ప్రత్యేక కలశ స్థాపన, అభిషేక, మండపార్చన, కుంకుమార్చన, మూలమంత్ర పూర్వక హెూమ కార్యక్రమము నిర్వహించ నున్నట్లు వారాహి అమ్మవారి హవనంతో పాటు, శ్రీ రాజశ్యామల, శ్రీ భగళముఖి అమ్మవారి యొక్క మూలమంత్ర హెూమం కార్యక్రమము కూడా వుంటుంది అన్నారు.రాత్రి 9-00 గంటల వరకు ఈ కార్యక్రమములు జరుగుతాయని, హాజరైన భక్తులకు మహాపూర్ణాహుతి అనంతరం తీర్ధప్రసాద పంపిణీ జరుగునని తెలిపారు. ఈ కార్యక్రమములో భక్తులు తమ స్వహస్తాలతో అమ్మవారికి కుంకుమపూజ చేసుకునే అవకాశం కలదని, ఈ కార్యక్రమములో వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమము ఏర్పాటు చేయనున్నారు.కావున భక్తులు కుటుంబ సమేతముగా ఈ కార్యక్రమములో పాల్గొని తరించవలసినదిగా కోరారు.ఈ కార్యక్రమములో రాజకీయ ప్రముఖులు, అధికారులు, పాల్గొంటారని తెలిపారు.

## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చొరవతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి

### పాల్గొన్న గ్రామ కాంగ్రెస్ కమిటీ

**బోనకల్,జులై 12,ప్రజాజ్యోతి:** మండల పరిధిలో గల చిన్నబీరవల్లి గ్రామపంచాయతీ నందు కోట సూరమ్మ భర్త కుమార్ గత కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ సంబంధిత కిడ్నీ ఆసుపత్రిలో వైద్యం చేయించుకోగా ఆమె కు గ్రామ కాంగ్రెస్ కమిటీ అభ్యర్ధన మేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చోరవతో 30 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు కావడం జరిగింది.కోట పద్మ, భర్త రామకృష్ణ సర్జరీ నిమిత్తం వైద్యం చేయించుకోగా 24 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును లబ్ధిదారులకు కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గురువారం పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గత్తం బాలరాజు, కార్యదర్శి బూసి శివాజీ,గౌరవ అధ్యక్షులు చంద్ర వెంకట్రావు,కోశాధికారి మర్సకట్ల సంజీవరావు,సహాయ కార్యదర్శి బుద్ధ భూపాల్, కమిటీ సభ్యులు కోటపర్తి సతీష్, సంగెపు సీతారాములు,యూత్ కాంగ్రెస్ నాయకులు గత్తం పున్నారావు, తోటమాల రవి,పాగి శాంతయ్య ,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతు రుణమాఫీ, 6 గ్యారంటీలు తక్షణమే అమలు చేయాలి

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు డిమాండ్**

**తిరుమలాయపాలెం, జూలై 11, ప్రజా జ్యోతి :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు అమలు చేయడం లేదని, రైతుల రెండు లక్షల రుణమాఫీ తో పాటు 6 గ్యారంటీల ను తక్షణమే అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకుడు , అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ రాయల వెంకటనారాయణ భవనం పిండిప్రోలు గ్రామంలో గురువారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సీనియర్ నాయకుడు కో- ఆపరేటివ్ సొసైటీ మాజీ చైర్మన్ పుసులూరి పుల్లయ్య అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ లో కమ్మ కోమటి నాగేశ్వరరావు మాట్లాడుతూ 2023 నవంబర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల అమలు చేస్తామని వాగ్దానం ఇచ్చి ఇంతవరకు ఎందుకు చేయడం లేదని ఆయన అన్నారు. నిరుద్యోగులకు జీవనభృతి 12 వేల రూపాయలు ఇస్తామని ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదని. కొత్త రేషన్ కార్డులు ఇస్తామని. ఇండ్ల స్థలాలు ఇండ్లు లేని వారికి గృహాలు మంజూరు చేసి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని. మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా 2500 రూపాయలు ఇస్తామని ఎందుకు ఇవ్వడం లేదు అని అన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు జాబు కేలండర్ విడుదల చేసి ఉద్యోగాలు ఇవ్వాలని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. పది ఎకరాలు భూమి ఉన్న




రైతులందరికీ రైతుబంధు ఇవ్వాలని ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని గుర్తు చేశారు. సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసి రైతాంగానికి వ్యవసాయానికి సాగునీరు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. తప్పుల తడకలతో కూడిన ధరణి భూములను సరిచేయాలని ఆయన అన్నారు. వెంటనే రెండు లక్షల రుణమాఫీ అమలు చేయకపోతే రైతన్న ఆగ్రహానికి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం గురికాక తప్పదని నాగేశ్వరరావు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద ఖమ్మం జిల్లా నాయకుడు అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మి డి హనుమంతరావు, పార్టీ మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు, ఎడ్లపల్లి నవీన్, ఆరింపుల వెంకన్న, కొత్తపల్లి వెంకట్ రెడ్డి, బానోత్ శంకర్, ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు పాలేరు డివిజన్ కార్యదర్శి గోకనపల్లి సరోజిని, గొడుగు విజయ్, సుంచు వెంకన్న, మండల వెంకటేశ్వర్లు, తుపాకుల నాగేశ్వరరావు, పసలాది వెంకన్న, పోలే పొంగు ఉప్పలయ్య, మీగడ సత్యం, అంగిరేకుల పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలపై జిల్లా మంత్రులు దృష్టి పెట్టాలి : డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్

- రాష్ట్రం లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలి
- మహిళలకు వైద్యం మెరుగైన ఉపాధి అవకాశాలు ఇవ్వాలి
- ముస్తాఫ్ నగర్ శాంతినగర్ ఏరియాలో డివైఎఫ్ఐ వన్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై విస్తృతంగా యూత్ సర్వే

**ఖమ్మం టౌన్, జూలై 11 ప్రజా జ్యోతి:** డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అన్ని జిల్లాలు మండల కేంద్రాలలో గ్రామ కమిటీలు సర్వేలు నిర్వహించే భాగంలో స్థానిక ముస్తాఫ్ నగర్ శాంతినగర్ ఏరియాలో డివైఎఫ్ఐ వన్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో విస్తృతంగా స్థానిక సమస్యలపై యూత్ సర్వే నిర్వహించామని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ తెలిపారు. ఈ సర్వేలో పలు అంశాలు తెరమీదికి వచ్చాయన్నారు. స్థానిక సర్వే అనేక అంశాలు యువతి యువకుల సమస్యలను స్వీకరించడం జరిగిందన్నారు. స్థానిక సమస్యలతో కొట్టుమిట్టాడుతూ ఎన్నో అసమానతలు గురవుతున్న ప్రాంతంగా కనబడ్డది అని తెలియజేశారు. కావున తక్షణమే ఖమ్మం జిల్లా మంత్రివర్గ శాఖలు మిగతా అధికారులు గ్రామాలు డివిజన్ వారిగా పర్యటించి దృష్టి పెట్టాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. అదేవిధంగా డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కూరపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ యువతీ యువకులు ఉద్యోగాలు లేక సరైన పని విధానం లేక చాలా ఇబ్బందులు గురవుతున్నారు కావున తక్షణమే రాష్ట్రంలో ఉన్న ఖాళీలను సంబంధించిన ఉద్యోగాలు ప్రభుత్వం భర్తీ చేయాల్సిన అవసరం ఉన్నదన్నారు. అలాగే అఖిల భారత మహిళా సంఘం సీనియర్ జిల్లా నాయకురాలు ఎస్కే బేగం అజిత గార్లు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా సరైన వైద్యం అందగా ఎన్నో




ఇబ్బందులకి గురవుతున్నారని, సమస్యలను వెంటనే పరిష్కరించాల్సిన బాధ్యత ఇప్పుడు ఉన్నటువంటి గవర్నమెంట్ చేపట్టాలని లేనిపక్షంలో మహిళా సంఘంగా మేము ముందుకు రావాల్సిన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ వన్ టౌన్ అధ్యక్షులు రావులపాటి నాగరాజు, రెహమాన్ , మహారాజ్ గౌస్ పాషా, డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు ఉమ్మనేని రాంబాబు, దాసరి నాగేశ్వరరావు, నాగులు మీరా, సుందరయ్య, సత్తార్, చింటూ, చంటి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి చొరవతో త్వరలో చెక్ డ్యాంల నిర్మాణం

**ఖమ్మం రూరల్, నేలకొండపల్లి, జూలై 11 ప్రజా జ్యోతి:** రైతులకు వేసవిలో సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా, భూగర్భ జలాల నిల్వలు పెరిగేలా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెక్ డ్యాముల నిర్మాణాలు త్వరలోనే చేపట్టబోతున్నారని మంత్రి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల దేవస్థానం వద్ద మున్నేరు కాలువను పరిశీలించారు. ఆలయ అవసరాలు, స్థానిక రైతులకు ఉపయోగపడేలా ఇక్కడ మినీ చెక్ డ్యాం నిర్మాణం అవసరాన్ని గుర్తించినట్లు తెలిపారు. అనంతరం నేలకొండపల్లి మండలంలోని కట్టు కాచారం పైనంపల్లి ఏరు, సదాశివపురం గ్రామాల్లోని వాగులను స్థానిక నాయకులతో కలిసి దయాకర్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో ఐబీ ఈఈ వెంకటేశ్వరరావు, డీఈ లు మన్మధరావు, తాళ్ళూరి నరేష్, కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, నాయకులు ఏనుగు వెంకటరెడ్డి, మద్ది కిషోర్ రెడ్డి, బోడా వెంకన్న, నేలకొండపల్లి మండల నాయకులు కొడాలి గోవిందరావు, వెన్నపూసల సీతారాములు, మామిడి వెంకన్న, కొర్లకుంట నాగేశ్వరరావు, చందూ నాయక్, మాజీ ఎంపీపీ తీగ వెంకటేశ్వర్లు, ఏటుకూరి చిన్న పుల్లయ్య, బోయపాటి నారాయణ, బోయపాని రాంబాబు, వీరబాబు, చిత్తూరి అచ్చయ్య, తీగ రమణయ్య, సైదులు, భూక్యా పీరు, రుషికేషి, మేళ్లచెరువు నాగేశ్వరరావు, సుధాకర్, ప్రసాద్ పాల్గొన్నారు.